ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్ : నాగేంద్ర | పేజీలు : 4 | సంపుటి : 1 | - సంచిక 215 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | గురువారం 14- 11 - 2024 | వెల-2



# ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ దృష్టి




- వ్యూహకర్త సునీల్ బృందంతో సర్వే
- నరేందర్‌రెడ్డి, హరికృష్ణ పేర్లు సిఫారసు
- అధిష్ఠానం నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

రిపబ్లిక్ న్యూస్ (ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై అధికార కాంగ్రెస్‌పార్టీ దృష్టి సారించింది. ఈ స్థానం నుంచి పోటీ చేయడానికి పలువురు ఆసక్తి చూపిస్తున్నారు. ఆశావహులు కొద్ది నెలలుగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పనిలో పనిగా తమకు మద్దతు ప్రకటించాలని పలువురిని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పోటాపోటీ పరిస్థితిని నివారించి త్వరగా అభ్యర్థిని ప్రకటిస్తే సానుకూల ఫలితాలు వస్తాయని భావించిన కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలును రంగంలోకి దింపిందని సమాచారం.

## కూటమి ప్రభుత్వ బడ్జెట్ పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

- ఈ నెల 11న బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం
- గవర్నర్ తో కూడా అబద్ధాలు చెప్పించారన్న జగన్
- చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అంటూ విమర్శలు
- మోసాలు బయటపడతాయనే బడ్జెట్ ఆలస్యం చేశారని ఆరోపణ



ఈ నెల 11న ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా, అదే రోజున కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో బడ్జెట్ సమర్పించారు. ఇందులో మూలధన వ్యయం రూ.32,712 కోట్లు కాగా, ద్రవ్యలోటు రూ.68,743 కోట్లు అని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ పై తాజాగా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు.

ఈ బడ్జెట్ పత్రాలు చూస్తే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అనే విషయం అర్థమవుతుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ఇప్పుడు బడ్జెట్ ప్రవేశపెట్టారని, బడ్జెట్ ప్రవేశపెడితే మోసాలు బయటపడతాయని ఇన్ని నెలలు జాప్యం చేశారని వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వ హయాంలో... ఏపీ అప్పుల్లో శ్రీలంకను మించిపోతోందని తప్పుడు ప్రచారం చేశారని, ఇదే అంశాన్ని దత్తపుత్రుడితోనూ మాట్లాడించారని జగన్ వెల్లడించారు. ఎన్నికల ముంగిట రాష్ట్రం అప్పులు రూ.14 లక్షల కోట్లు అని ప్రచారం చేశారని, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక అవే అబద్ధాలను గవర్నర్ తో కూడా చెప్పించారని మండిపడ్డారు.

"మేం 2019లో అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం అప్పులు రూ.3.13 లక్షల కోట్లు. 2024లో మేం అధికారం నుంచి దిగిపోయే నాటికి అప్పులు రూ.6.46 లక్షల కోట్లు. చంద్రబాబు హయాంలో అప్పులు 19 శాతం పెరిగితే... మా హయాంలో పెరిగిన అప్పుల శాతం 15 మాత్రమే. ఇప్పుడు చెప్పండి... అప్పు రత్న పురస్కారం ఎవరికి ఇవ్వాలి? ఆర్థిక క్రమశిక్షణ పాటించింది ఎవరు?" అంటూ జగన్ ప్రశ్నించారు.

-మిగతా 2లో

## సైలెంట్ కిల్లర్



- చక్కెర వ్యాధి ప్రాణాంతకం
- ఏటా పెరుగుతున్న మధుమేహ బాధితులు
- పట్టణాల్లో 50 శాతం
- నేడు వరల్డ్ డయాబెటిక్ డే

కర్నూలు హాస్పిటల్, నవంబరు 13
రిపబ్లిక్ న్యూస్

వివరాలు 2లో

## కలెక్టర్‌పై కావాలనే బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయి: మల్లు భట్టివిక్రమార్క

- కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారన్న డిప్యూటీ సీఎం
- పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలన్న భట్టి విక్రమార్క
- దాడులు సమస్యలకు పరిష్కారం కాదన్న ఉపముఖ్యమంత్రి

వివరాలు 2లో




## మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఇంటూరి రవికిరణ్ భార్య సుజన

- తన భర్తను పోలీసులు వేధిస్తున్నారంటూ ఆరోపించిన సుజన
- వేర్వేరు చోట్ల మొత్తం 9 కేసులు పెట్టారని జగన్‌తో చెప్పుకున్న కిరణ్ భార్య
- రాజమహేంద్రవరం సీఐ తన భర్త పట్ల దారుణంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణ




గత ప్రభుత్వ హయాంలో విపక్ష నేతలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్త ఇంటూరి రవికిరణ్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కిరణ్ భార్య సుజన నిన్న (మంగళవారం) మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లిలోని ఆయన కార్యాలయానికి వెళ్లి ఆమె మాట్లాడారు.

## రేషన్ మాఫియా అక్రమార్కులకు మంత్రి నాదెండ్ల వార్నింగ్

- రేషన్ అవినీతిపరుల అరెస్టులు తప్పవన్న మంత్రి నాదెండ్ల
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేసినట్టు వెల్లడి
- 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సాధీనం చేసుకున్నామని వివరణ
- అక్రమ రవాణా జరగకుండా ప్రజల భాగస్వామ్యం అవసరమని పిలుపురేషన్
- అవినీతిపరుల అరెస్టులు తప్పవన్న మంత్రి నాదెండ్ల
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేసినట్టు వెల్లడి



# ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ దృష్టి

**నాలుగు జిల్లాల్లో అభిప్రాయ సేకరణ**

సునీల్ కనుగోలు బృందం కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో పర్యటించి ఆశావహులుగా ఉన్న వారిపై పట్టభద్రుల్లో అభిప్రాయ సేకరణ చేసినట్లు చెబుతున్నారు. ఈ బృందం నలుగురు ఆశావహులను పరిగణలోకి తీసుకొని సర్వే నిర్వహించి అందులో ఇద్దరి పేర్లను అధిష్ఠానానికి సిఫారసు చేసినట్లు తెలిసింది. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణగౌడ్, నిజామాబాద్ జిల్లాకు చెందిన నర్సారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కేకే మహేందర్‌రెడ్డి అభ్యర్థిత్వంపై సర్వే నిర్వహించి అభిప్రాయాలను తెలుసుకున్నారని సమాచారం. వీరిలో మెజార్టీ పట్టభద్రులు నరేందర్‌రెడ్డి, ప్రసన్న హరికృష్ణగౌడ్ వైపు మొగ్గు చూపినట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో వీరిద్దరే ఓటర్ల నమోదులోనూ కీలకంగా వ్యవహరించి పెద్ద ఎత్తున ఓటర్ల నమోదు చేయించారు.

**ఓటర్లలో అధికులు ఉమ్మడి జిల్లాకు చెందిన వారే..**

గడువు ముగిసే సరికి 3,58,419 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోగా కరీంనగర్ జిల్లాకు చెందిన దరఖాస్తులు 76,764 ఉండడం, మొత్తం దరఖాస్తుల్లో 1,63,024 ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారే ఉన్నారు. ఈ జిల్లాకు చెందిన వారినే అభ్యర్థిగా నిలిపితే గెలిచే అవకాశముంటుందని సునీల్ కనుగోలు బృందం సూచించినట్లు తెలిసింది. ప్రస్తుతం పట్టభద్రుల స్థానానికి టి జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయన కరీంనగర్ జిల్లాకు చెందిన వారే కావడం గమనార్హం. సిట్టింగ్ స్థానాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తూ అభ్యర్థి ఎంపిక విషయంలో పొరపాట్లు జరుగకుండా చూసేందుకే సర్వేను నిర్వహించిందని సమాచారం. బీఆర్‌ఎస్ నుంచి కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, బీజేపీ నుంచి రఘునాథ్‌రావు పోటీలో ఉండడం ఖాయమని, దాదాపు వారి పేర్లు ఖరారైనట్లేనని ప్రచారం జరుగుతోంది. అధికారికంగా ఆయా పార్టీలు ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఆశావహులు కూడా ఆ పార్టీల్లో ఎక్కువగానే ఉన్నారు.

**పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని..**

బీజేపీ, బీఆర్‌ఎస్‌నుంచి ఈసారి ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలున్నాయని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్ఠానం అభ్యర్థి ఎంపికలోనూ ఆచీతూచి వ్యవహరిస్తున్నది. పట్టభద్రుల ఎమ్మెల్సీ కావడంతో విద్యావంతులను రంగంలోకి దింపాలని అనుకుంటోంది. ఈ ఎన్నికల్లో పట్టభద్రులే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కీలకంకానున్న నేపథ్యంలో ఆయా వర్గాల్లో ఎవరిపై మొగ్గు ఉన్నది అన్న విషయంలోనూ సర్వే నిర్వహించినట్లు తెలిసింది. ఇటీవల ఉద్యోగ నియామకాల అంశం ప్రధానంగా తెరపైకి వస్తున్నది. దీంతో పట్టభద్రుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలుసుకోవడంతోపాటు వాటి పరిష్కారమార్గాలు ఏమున్నాయి.. పట్టభద్రులు ఆ విషయంలో ఏ మనుకుంటున్నారు... కాంగ్రెస్ అభ్యర్థులుగా తెరపైకి వచ్చిన వారు ఈ అంశాలపై కొద్దినెలలుగా నియోజకవర్గ పరిధిలో ఏమేమి మాట్లాడారు.. వారి మాటలకు పట్టభద్రుల్లో ఎంత వరకు సానుకూలత ఉన్నది.. అన్న అంశాలను సునీల్‌కనుగోలు బృందం పరిశీలించిందని తెలిసింది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని మెజార్టీ పట్టభద్రుల అభిప్రాయాల మేరకు నరేందర్‌రెడ్డి, హరికృష్ణ పేర్లను సిఫారసు చేసిందని సమాచారం.

# సైలెంట్ కిల్లర్

చెక్కెర వ్యాధి ఆరోగ్యాన్ని మెల్లగా ధ్వంసం చేస్తుంది. అనేక ఇతర వ్యాధులు తీవ్రమయ్యేలా చేస్తుంది. ఒకప్పుడు 50 ఏళ్ల తర్వాత వచ్చే మధుమేహం ఇప్పుడు జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల 20 నుంచి 30 ఏళ్ల వాళ్లకు కూడా వస్తుంది. మధుమేహంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య 2006 నుంచి వరల్డ్ డయాబెటిక్ డేను నిర్వహిస్తోంది. 1972లో సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ ఇన్సులిన కనిపెట్టడంతో ఆయన పుట్టిన రోజు నవంబరు 14న వరల్డ్ డయాబెటిక్ డేగా జరుపుకుంటున్నారు.

డయాబెటిక్ వ్యాధి ఇటీవల చాలా తీవ్రమైంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో అధికంగా షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. పట్టణాల్లో 50 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 10 నుంచి 15 శాతంగా కనిపిస్తున్నది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఎండోక్రైనాలజీ ఓపీ వారంలో మంగళ, శుక్రవారాల్లో ఉంటుంది. ప్రతి వారం 700 మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు వస్తున్నారు. ఇందులో టైప్-1 బాధితులు, చిన్నారులు 100 మంది ఉండగా.. మిగిలిన రోగులు 600 మంది టైప్-2 ఉన్నారు. ఇందులో టైప్-1 బాధితులకు ఎండోక్రైనాలజీ విభాగం నెలకు ప్రతి రోగికి రెండు వైల్స్ ఇవ్వగా.. టైప్-2 రోగులకు మందులను ఉచితంగా అందిస్తున్నది. 20 పడకల సామర్థ్యం ఉన్న ఎండోక్రైనాలజీ విభాగం ప్రతి వారం 10 నుంచి 15 మంది అడ్మిషన పొందుతుంటారు.

షుగర్ స్థాయి ఎలా ఉండాలంటే:

ఫ మన శరీరంలో చక్కెర స్థాయి పడగడుపున తినక ముందు 100 కన్నా తక్కువ ఉంటే మధుమేహం లేనట్లుగా భావించాలి. 126 పైన ఉంటే షుగర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించి వైద్యులను సంప్రదించాలి.

ఫ తిన్న రెండు గంటల తర్వాత చక్కెర స్థాయిలు 140లోపు ఉంటే నార్మల్. 140 నుంచి 199 చక్కెర స్థాయి ఉంటే ప్రి డయాబెటిక్ ఉన్నట్లు భావించి జాగ్రత్తలు తీసుకోవాలి.

. తిన్న తర్వాత చక్కెరస్థాయి 200 దాటితే షుగర్ ఉన్నట్లుగా చెప్పవచ్చు.


. మూడు నెలల చక్కెర స్థాయి 7 శాతం కంటే తక్కువ ఉండేలా చూడాలి. 5.6 నుంచి 6.4 శాతం ఉంటే ప్రిడయాబెటిక్, 6.5 శాతం ఉంటే షుగర్ ఉన్నట్లు చెప్పవచ్చు.

ఫ తెల్ల అన్నం మహా ప్రమాదం: చెక్కెర వ్యాధిగ్రస్థులు పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. వరి అన్నం తింటే చక్కెర స్థాయిలు విపరీతంగా పెరుగుతాయి. బ్రౌన రైస్, చిరుధాన్యాలు తినాలి. డయాబెటిక్ ఉన్న రోగులు సీతాఫలం, మామిడి, సపోట పండ్లల న తినకూడదు. ఆపిల్, బొప్పాయ, దానిమ్మ, చీని పండ్లను తినవచ్చునన్నారు.

జిల్లాలో 1.44 లక్షల రోగులు: వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన ఎనసీడీ సర్వేలో జిల్లాలో 1.44 లక్షల మంది మధుమేహ రోగులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో ఎనసీడీ ఇంటింటి సర్వేలో రోగులను గుర్తించారు.

నేడు నర్సులకు అవగాహన సదస్సు - డా.పి. శ్రీనివాసులు, ప్రొఫెసర్ అండ్ హెచవోడీ, ఎండోక్రైనాలజీ విభాగం, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి

వరల్డ్ డయాబెటిక్ డేను పురస్కరించుకుని కర్నూలు జీజీహెచ ఎండోక్రైనాలజీ విభాగం హెడ్ నర్సులు, స్టాఫ్



నర్సులకు అవగాహన సదస్సును గురువారం ఉదయం ఓల్డ్ సీఎల్‌జీలో ఏర్పాటు చేశాం. రోగికి చికిత్స అందించడంలో వైద్యుల తర్వాత ఆ స్థానం నర్సులదే. అందుకే షుగర్ రోగులకు ఇన్సులిన ఎంత మోతాదులో ఇవ్వాలి.. మందులు ఎలా ఇవ్వాలి.. అనే చికిత్స విధానాలను వివరించనున్నాం.

ఫ చివరి దశలో వస్తున్నారు - డా. మీనుగ శ్రీనివాసులు, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన, కర్నూలు జీజీహెచ:

చాలా మంది షుగర్ వ్యాధితో కిడ్నీలు డ్యామేజ్ అయ్యాక, నరాల బలహీనత, పక్షవాతం, గుండె జబ్బులకు గురయ్యాక వస్తుంటారు. మధుమేహం ఉన్న వారు ప్రతి నెల పరీక్షలు చేయించుకోవాలి. శరీరంలోని షుగర్ స్థాయిలను అదుపులో ఉంచుకోవాలి.ఫ షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలి - డా.బి. భరత, ఎండోక్రైనాలజిస్టు, కర్నూలు

శరీరంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలంటే వైద్యుల పర్యవేక్షణలో మందులు సక్రమంగా వాడాలి. కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించాలి. చాలా మంది ఒకసారి పరీక్షలు చేయించుకుని ఏళ్ల తరబడి అవే మందులు వాడుతుంటారు. అలా చేస్తే వ్యాధి అదుపులో ఉండదు.

# రేషన్ మాఫియా అక్రమార్కులకు మంత్రి నాదెండ్ల వార్నింగ్

ఏపీ పౌరసరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ మాఫియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం సబ్సిడీపై రేషన్ బియ్యం అందిస్తుంటే... కొంతమంది రేషన్ మాఫియాగా ఏర్పడి అక్రమంగా రేషన్ బియ్యం తరలించడం దారుణం అని అన్నారు.

శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ, బియ్యం అక్రమ రవాణాపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేయడంతో పాటు 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం అక్రమార్కుల అరెస్టులు తప్పవని హెచ్చరించారు. రేషన్ లో అవినీతికి పాల్పడిన వారు తమ నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లులపై తనిఖీలు జరుగుతున్నాయని, ఇప్పటికే కృష్ణా, గోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాలో స్వయంగా తానే తనిఖీలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

కాకినాడలో 13 రైస్ మిల్లులపై గతంలో తనిఖీలు నిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు నాదెండ్ల పేర్కొన్నారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయకుండా అడ్డుకునేందుకు చెక్‌పోస్ట్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సంస్కరణల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు కలిసి ఎన్‌ఓసీ సర్టిఫికెట్ ఉంటేనే పోర్ట్ అధికారులు బియ్యం ఎగుమతికి అనుమతించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం కిలో 43 రూపాయల 40 పైసలకు కొనుగోలు చేసి పేద ప్రజలకు అందిస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమ రవాణా చేయకుండా ప్రజలు కూడా అడ్డుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

పీడీఎస్ రైస్ అక్రమ మళ్లింపులో కొంతమంది ఎండీయూ




ఆపరేటర్ల ప్రమేయం ఉందని స్పష్టం చేశారు. అందులో భాగంగా కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎనిమిది మంది ఎండీయూ ఆపరేటర్లకు జరిమానా విధించడంతో పాటు ఒక ఎండీయూ ఆపరేటర్‌ను తొలగించడం జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ శాసనమండలిలో వివరించారు.

# సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - పిడి జనార్ధన్ రావు

**బండి ఆత్మకూరు,నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):-** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డ్వామా పిడి జనార్దన్ రావు ఆదేశించారు. బుధవారం ఆయన మండల పరిధిలోని బి.కోడూరు,పార్నపల్లి గ్రామాల్లో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.వీటితోపాటు వెంగల రెడ్డి పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన మినీ గోకులం షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం ఆయన




మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండేలా పంచాయతీరాజ్ అధికారులు చూడాలన్నారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తర్వాత ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షించారు. రికార్డుల నిర్వహణ రోజ్గార్ దివాస్ రిజిస్టర్ జాబ్ కార్డ్ అప్డేషన్ వంటి విషయాలపై సిబ్బందికి కీలక సూచనలు చేశారు.ఆయన వెంట ఏపిఓ వసుధ, పంచాయతీరాజ్ ఏఈ వెంకట రాముడు తదితరులు ఉన్నారు.

# 33 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం రైల్వే పోలీసులు




**నంద్యాల క్రైం, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** పాలకొల్లు టౌన్, వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన వ్యక్తి మంగళవారము పాలకొల్లు నుంచిబొడ్డు శేఖర్ అను కంభం రావడానికి అమరావతి ఎక్స్ప్రెస్ నందు ప్రయాణం చేస్తుండగా, తన మెడలో ఉన్న సుమారు 33 గ్రాముల బంగారు గొలుసు పడిపోయినది, రైలు కంభం రైల్వే స్టేషన్ చేరిన సమయంలో, సదరు వ్యక్తి రైలు దిగు సమయంలో తన మెడలో ఉన్న బంగారు గొలుసును గమనించకుండా కంభం రైల్వే స్టేషన్ నందు




దిగాడు. ఇంటికి వెళ్ళి చూసుకోగా తన మెడలోని గొలుసు కనిపించకపోవడంతో కంభం రైల్వే స్టేషన్ లో నైట్ పిఎఫ్ డ్యూటిలో ఉన్న రైల్వే పోలీసుని సంప్రదించగా సదరు ట్రైన్ కు బీట్ డ్యూటి చేయుచున్న పోలీసులు ఫోను ద్వారా తెలపగా, వారు వెళ్ళి సదరు వ్యక్తి ప్రయాణం చేసిన కోచ్ లోని బెర్త్ వద్దకు వెళ్ళి వెతకగా, బంగారు గొలుసు దొరికినది. సదరు బంగారు గొలుసును బుధవారం నంద్యాల జి. ఆర్.పి. ఎస్ ఎస్. ఐ అబ్దుల్ జలీల్, బొడ్డు శేఖర్ కి అందజేయడమైనది.

# కూటమి ప్రభుత్వ బడ్జెట్ పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్



చంద్రబాబు ఇప్పుడు కూడా అబద్ధాలు చెబుతుండడం చూస్తుంటే సూపర్ సిక్స్ హామీలకు ఎగనామం పెట్టేట్టున్నాడని జగన్ దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు.... ఈ ఆరు నెలల్లోనే రూ.17 వేల కోట్ల మేర విద్యుత్ బిల్లులు బాదేశాడని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రానికి రిలయన్స్ వచ్చింది... మేం ఉన్నప్పుడే అంబానీ, అదానీ ఏపీకి వచ్చారు.... కానీ ఆ ప్రాజెక్టులన్నీ తామే తీసుకువచ్చినట్టు కూటమి నేతలు చెప్పుకుంటున్నారని జగన్ విమర్శించారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఇంటూరి రవికిరణ్ భార్య సుజన

ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ పోలీసులు తన భర్తను స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారని ఆమె ఆరోపించారు. ఆయనను ఎక్కడికి తరలిస్తున్నారో కూడా చెప్పడం లేదని అన్నారు. గుడివాడ, అరండల్‌పేట, విశాఖపట్నంలో తన భర్తపై మొత్తం 9 కేసులు పెట్టారని సుజన తెలిపారు.

రాజమహేంద్రవరం ప్రకాశ్‌నగర్ సీఐ తన భర్త ఇంటూరి కిరణ్ పట్ల దారుణంగా వ్యవహరించారని మీడియాతో సుజన అన్నారు. జగన్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తమకు అండగా ఉంటానని జగనన్న ధైర్యం చెప్పారని ఆమె అన్నారు. తన భర్తకు ఒక కేసులో స్టేషన్ బెయిల్ వస్తే మరో కేసులో పోలీసులు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. హత్య చేసిన వ్యక్తితో ప్రవర్తించినట్టుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. స్టేషన్ బెయిల్ వచ్చి బయటకు వచ్చిన వెంటనే ఇంకో స్టేషన్ పోలీసులు సిద్ధంగా ఉంటున్నారని ఆమె అన్నారు. ఎక్కడికి తీసుకెళుతున్నారు? ఏ కేసులో తీసుకెళుతున్నారు? అని ప్రశ్నించినా చెప్పడం లేదని సుజన పేర్కొన్నారు. ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని అన్నారు.

# కలెక్టర్‌పై కావాలనే బీఆర్‌ఎస్ శ్రేణులు దాడి చేశాయి: మల్లు భట్టివిక్రమార్క

లగచర్లలో కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్‌పై బీఆర్‌ఎస్ శ్రేణులు దాడి చేశాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెనుకబడిన కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారన్నారు. తెలంగాణ పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తేనే ప్రపంచంతో పోటీ పడగలదన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలని, అందుకే పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.

ఫార్మా సిటీ కోసం భూమి కోల్పోతున్న రైతుల బాధను తాము అర్థం చేసుకోగలమన్నారు. అందుకే వారికి మెరుగైన ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇళ్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ బీఆర్‌ఎస్ నాయకులు అమాయక గిరిజనులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై దాడికి ఉసిగొల్పారని మండిపడ్డారు. కలెక్టర్, అధికారులపై దాడిని తాము ఖండిస్తున్నామన్నారు.

దాడులు సమస్యలకు పరిష్కారం కాదని గుర్తించాలన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యమని, భావవ్యక్తీకరణకు స్వేచ్ఛ ఉందన్నారు. తెలంగాణకు పరిశ్రమలు రావడం బీఆర్‌ఎస్‌కు ఇష్టం లేనట్లుగా ఉందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. అధికారులపై దాడులు చేస్తే వెనక్కి తగ్గుతామని భావిస్తున్నారేమో... కానీ అలా జరగదని స్పష్టం చేశారు. వారి కోసం అమాయక ప్రజలు నష్టపోవాలా? అని ప్రశ్నించారు. ఉద్యమం సమయంలో కూడా అమాయకులను రెచ్చగొట్టి ప్రాణాలు తీశారని ఆరోపించారు.

# మహిళా అక్షరాస్యత దేశాభివృద్ధికి మూలం

## ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన మహిళలందరూ చదువు నేర్చుకోవాలి:-ఎన్. చంద్రశేఖర్(ఎంపీడీవో).

**పాములపాడు నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్):-**పాములపాడులోని, స్త్రీశక్తి భవనంలో ఉదయం 10 గంటలకు ఎంపీడీవో-ఎం.చంద్రశేఖర్ అధ్యక్షతన ఉల్లాస్ వయోజన విద్య కార్యక్రమం గురించి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల చదువు దేశానికే మూలం అని అన్నారు. మండలంలోనీ, అన్ని గ్రామాలలో ఉన్న ఎంపిక చేయబడిన నిరక్షరాస్యులైన మహిళలు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకుని, అక్షర జ్ఞానం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎంఈఓ- బాలాజీ నాయక్ చదువుకు సంబంధించి ఏ విషయం అయినా సరే మా డిపార్ట్మెంట్ ను అడగవచ్చని తెలపడం జరిగింది. అదేవిధంగా వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలోని నిరక్షరాస్యులను గుర్తించారో , వారికి వాలంటీర్స్ ప్రతిరోజు చదువు నేర్పించి, చదువు అనే అక్షర దీపం వెలిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం- ఏ.ఉమామహేశ్వరి, ఎంపీడీవో-ఎం చంద్రశేఖర్, ఎంఈఓ-బాలాజీ నాయక్, వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ ఎస్.శ్రీనివాసులు, వెలుగు సీసీలు, వి బి కే లు, వాలంటీర్స్, ధనలక్ష్మి మండల మహిళా సమాఖ్య సభ్యులు, పొదుపు సంఘాల మహిళలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# నేటి నుంచి 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి.




**నంద్యాల నవంబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా సమాజాభివృద్ధిలో తోడ్పాటు నందించాలని గ్రంథాలయ అధికారిణి రాధాబాయి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువతయే సమాజాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించగలరని, సెల్(చరవాణి)ల ద్వారా ఇంట్లో సమయాన్ని గడపకుండా, గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠణము అలవరచుకోవాలని , అలాగే పిల్లల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు ప్రతి రోజు గ్రంథాలయాలను సందర్శించేల ప్రేరణ కల్పించి, తమ పిల్లల భవిష్యత్తుకు మార్గ దర్శకులుగా నిలవాలని కోరుతున్నామన్నారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమ వివరములు : 14వ తేదీన గురువారం బాలల దినోత్సవం , 57 వ జాతీయ గ్రంథాలయ వారోవత్సవాల ప్రారంభ వేడుకలతో మొదలుకొని, 15 తేదీన పుస్తక ప్రదర్శన, ప్రముఖుల చేత పుస్తక పఠనం-ప్రాముఖ్యత గురుంచి ప్రసంగాలు, 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం గ్రంథాలయ అభివృదికి ఎన్నో సేవలు చేసిన రంగనాధన్ తదితరులను స్మరించుకోవడం మరియు విద్యార్థులకు "పిల్లల పై స్మార్ట్ ఫోన్ ప్రభావం" అను అంశము పై వ్యాసరచన పోటి మరియు "భూమి %౭% మహాసముద్రాలలో ప్లాస్టిక్ కాలుష్యం- నివారణ చర్యలు" అను అంశము పై వకృత్వ (ఉపన్యాసం) పోటీలు నిర్వహించబడును, 17వ తేదీన కవి సమ్మేళనం- కవుల, రచయితల సందేశాలు , ఉపన్యాసాలు, 18వ తేదీన విద్యార్థులకు "నీటిని కాపాడండి - జీవితాన్ని కాపాడండి" అను అంశము పై చిత్రలేఖన పోటీలను నిర్వహించబడును. 19వతేదీన మంగళవారం మహిళా దినోత్సవం- మహిళాసాధికారత పై చర్చ, 20వ తేదీన ముగింపు వేడుకలు, ప్రముఖులచే పిల్లలకు బహుమతుల ప్రధానోత్సవం జరుగును. పై కార్యక్రమాల్లో పాల్గొనుటకు అందరూ ఆహ్వానితులే అని, అందరూ తప్పక హాజరై కార్యక్రమాలు జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారిణి ఎస్.రాధా భాయి , రికార్డు అసిస్టెంట్ ఆర్.ఇ.శ్రీధర్ కోరారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం...




**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ మండలంలోని పలు సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. బుధవారం తమ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలంలోని మైనర్ ఇరిగేషన్, కె సీ కెనాల్, తెలుగు ఆయకట్టు కింద మొత్తం 14 సాగునీటి సంఘాలు ఉన్నాయన్నారు.

అలాగే 116 టి.సీలు గుర్తించడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాలు టీ సీలకు ప్రభుత్వం త్వరలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి ఓటర్ లిస్టును సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయకట్టు దారుల వివరాలను తహసిల్దార్ వెల్లడించారు. ఓటర్ లిస్టులను ప్రిపేర్ చేసి తుది జాబితా సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుమతితో త్వరలోనే ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించడం జరిగిందన్నారు. మైనర్ ఇరిగేషన్, తెలుగు గంగ, కేసీ కెనాల్ ఆయకట్టు కింద 11,754, పురుష ఓటర్లు , 4620 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. మైనర్ ఇరిగేషన్ కింద 1120 ఓటర్లు, 459 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. కేసీ కెనాల్ సంబంధించి 5948 పురుషులు, 200452 మహిళా ఓటర్లు ఉన్నారని, అలాగే తెలుగు ఆయకట్టు కింద 4686 పురుష ఓటర్లు, 1709 మహిళా ఓటర్ల తో కూడిన జాబితాను విడుదల చేయడం జరిగిందని తహసిల్దార్ జ్యోతి రతకుమారి వివరించారు.

# బహ్మంగారి కల్యాణోత్సవం కు పట్టువస్త్రాల సమర్పణ



**మహానంది,నవంబర్ 13,(రిపబ్లిక్ న్యూస్ ):** మహానంది ఆలయం అధికారులు బ్రహ్మం గారి మఠంలో మహానంది ఆలయం తరఫున బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. బ్రహ్మంగారి కళ్యాణోత్సవంలో భాగంగా పట్టు వస్త్రాలను సమర్పించినట్లు మహానంది దేవస్థానం ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఓ మధు ఆలయ వేద పండితులు శాతారం బట్ , కూరపాటి ఆంజనేయ అవధాని ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొమ్మిద్ది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని అవివాహిత ఆత్మహత్య.



**వెలుగోడు నవంబర్ 13 రిపబ్లిక్ న్యూస్** ఉరి వేసుకుని అవివాహిత జిల్లెల పుష్ప (19) బుధవారం నాడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ విష్ణు నారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వెలుగోడు పట్టణ ఎస్సీ కాలనీకి చెందిన లేట్ నరసింహులు, జ్యోతి దంపతుల కుమార్తె జిల్లెల పుష్ప ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు మృతురాలి.తల్లి బుధవారం నాడు బంధువుల ఇంటికి వెళ్లే జరిగిందన్నారు . తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణ,నేర నివారనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోస్మెంట్ పై ప్రత్యక దృష్టి





## సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు,మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు

**నంద్యాల క్రైం, నవంబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ నేరానివారనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోస్మెంట్ పనులు జరగాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బుధవారం నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరిధిలలో ప్రతి రోజు పోలీసు అధికారులు సదరు కార్యక్రమాలను నిర్వహించడం జరిగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిన్నటి రోజు మట్కా,జూదము,అక్రమ మధ్యం, డ్రంకన్ అండ్ డ్రైవ్,రోడ్డు ప్రమాదాల నివారణకు మోటార్ విహికల్ యాక్ట్ ను కట్టుదిట్టంగా అమలు చెయ్యడంతో పాటు విశ్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 35 కేసులు నమోదు చేసి 14 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 120 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లాలో మోటార్ వెహికల్ చట్టం అమలుచేస్తు 663 కేసులు నమోదు చేసి 2,57,945 రూపాయలను జరిమాన విదించడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ పరిదిలో పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతో పాటు 07 మందిని అరెస్ట్ చేసి 9,100 రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పనులలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు నాటు సారా స్థావరాలపై మరియు విక్రయదారులపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతోపాటు 19 (180 %ఎశ్రీ%) బాటిళ్లను స్వాదినం చేసుకోవడంతో పాటు ఇద్దరినీ మందిని అరెస్ట్ చెయ్యడం జరిగింది. అంతేకాక వివిద పోలీసు స్టేషన్ ల పరిదులలో ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి మరియు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని ,సైబర్ నేరగాళ్ళ వలలో పడిన వారు 1930 కు ఫోన్ చేసి సహాయం పొందాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, ఫ్యాక్షన్ గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొల్పుటకు పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చేయ్యుటకు రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క వేలిముద్రలు సేకరించడంతో పాటు,కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకునే చర్యలలో భాగంగా, రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై నిఘా ఉంచుతు రాత్రి పహారాలను పటిష్టం చెయ్యడం జరిగింది.

# సూక్ష్మ పోషకాల ఆవశ్యకతపై రైతన్నలకు అవగాహన సదస్సు



## రసాయన ఎరువుల వల్ల పంటలు విషతుల్యం సేంద్రియఎరువులతోనే అధిక దిగుబడులు సాధ్యం

**ఎన్టీఆర్ జిల్లాప్రజా రిపబ్లిక్ న్యూస్:**

పంటలసూక్ష్మ పోషకాల ఆవశ్యకతపై షణ్ముఖ ఆగ్రో టెక్ సంస్థ రీజినల్ మేనేజర్ వై శేఖర్ బాబు రైతన్నలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండల పరిధిలోని తునికిపాడు గ్రామంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పంటల సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై అలాగే సేంద్రియ ఎరువుల ఉపయోగాలపై మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బోడ. నవీన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ దర్శి .త్రినాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ యర్నని వేణుగోపాల్ రెడ్డిలు రైతు సోదరులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ రీజినల్ మేనేజర్ శేఖర్ బాబు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ గత 14 సంవత్సరాలుగారైతులకు నాణ్యమైనఉత్పత్తులను అందిస్తూఅధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని కంపెనీ రీజినల్ మేనేజర్ శేఖర్ బాబు తేలిపారు. సంస్థ



ఉత్పత్తులైనవామ్ గోల్డ్ డి, నూట్రిన్ స్టార్, ఎస్టర్ ,కంట్రోల్ ప్లస్ ,కావచం సూష్మ పోషకాలైన తారాజింక్,శక్తి బోరాన్, భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన జీవనమిత్ర, కీర్తి అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన జీత్ మరియు ఏకలవ్యవాడిఅధికదిగుబడులుసాధించవచ్చునని రైతులకు తెలియచేసారు.

పంట పై వచ్చే చీడపీడల నివారణ గూర్చి రైతులకువివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగ అరెస్టు





## ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్

## ఎనిమిది మోటార్ సైకిళ్లు స్వాధీనం ప్రజలు తమ వాహనాల పట్ల జాగ్రత్తలు వహించండి

**ఆళ్లగడ్డ రిపబ్లిక్ న్యూస్:** జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పలు బైక్ దొంగతనాల కేసులలో జరుగుతున్న దర్యాప్తులో భాగంగా ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ పట్టణ సీఐ చిరంజీవి, ఆధ్వర్యంలో నిఘా ఉంచినట్లు డిఎస్పి రవికుమార్ బుధవారం తెలిపారు. అందులో భాగంగా

ఆళ్లగడ్డ మరియు పలు ప్రాంతాలలో జరిగిన వివిధ బైక్ దొంగతనాల కేసులో నిందితుడు శెట్టి లక్ష్మీ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 7,70,000 విలువచేసే 8 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డి.ఎస్పీ రవికుమార్ తెలిపారు. ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ పలు మోటార్ సైకిల్ల చోరీ కేసులలో లక్ష్మీ కుమార్ నిందితుడు అన్నారు. ముద్దాయిని కోర్టుల హాజరపరిచి రిమాండ్కు పంపుతున్నట్లు డి.ఎస్.పి రవికుమార్ తెలిపారు. ఈ కేసులో చక్కని ప్రతిభ చూపి నిందితులను పట్టుకునేందుకు కృషిచేసిన పట్టణ ఎస్ఐ నగిన , హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ , కానిస్టేబుల్స్ సుబ్బరాజు, మహమ్మద్ రఫీ , కాసిం పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ప్రజలు తమ మోటార్ సైకిల్ లను పార్కింగ్ చేసినప్పుడు జాగ్రత్తలు వహించాలని, డైనమిక్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ సూచించారు. ఈ సమావేశంలో టౌన్ సిఐ చిరంజీవి, టౌన్ ఎస్ఐ షేక్ నగీనా , సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వం తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం

## ఏపీ బడ్జెట్లో గిరిజనులకు పెద్దపీట

## టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోలేగుండ్ల నరసింహులు



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** టిడిపి ప్రభుత్వం తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోలేగుండ్ల నరసింహులు పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన రాష్ట్ర తొలి బడ్జెట్లో గిరిజనులకు 7.557 కోట్ల రూపాయలను కేటాయించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు శ్రీమతి భూమా అఖిలప్రియ సారథ్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం లో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. గిరిజనుల సమస్యల పట్ల పరిష్కరించేందుకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నివేళలా వారి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర తొలి బడ్జెట్లో గిరిజనుల అభివృద్ధికి 7.57 కోట్ల రూపాయలను కేటాయించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనులకు పెద్దపీట వేశారని వారి అభివృద్ధికి టిడిపి ప్రభుత్వ చిత్తశుద్ధి కనబడుతుందన్నారు. గిరిజనులు తమ సమస్యలు ఏమైనా ఉంటే సత్వరమే తమ దృష్టికి తీసుకుని వస్తే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటారని ఈ సందర్భంగా టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోలేకుండ నరసింహులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.





## ఫార్మసిస్ట్ పై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, నవంబరు 13, రిపబ్లిక్ న్యూస్ ::** పాణ్యం మండలంలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ప్రసవాల వివరాలను మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు ప్రసవాల రిజిస్టరు, మందుల స్టాక్ వివరాలు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించి ఆసుపత్రి పనితీరు సక్రమంగా లేదని పనితీరు మెరుగుపరచుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఔషధ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఫార్మసిస్ట్ పనితీరు సక్రమంగా లేకపోవడంతో క్రమశిక్షణా చర్యలు గైకొనాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ చర్యలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బిపి, షుగర్ పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నిస్తూ కలెక్టర్ స్వయంగా వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఔషధ , హెల్త్ కార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య కేంద్రాధికారి డా. సునీత, ఇతర వైద్య సిబ్బంది ఆసుపత్రిలో ఉన్నారు.

# 71 అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయండి.

## వికసిత్ భారత్ నిర్మాణ్ లో సహకార సంఘాల పాత్ర.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, నవంబర్ 13, రిపబ్లిక్ న్యూస్ ::** వికసిత్ భారత నిర్మాణ్ లో భాగంగా జిల్లాలో 71 వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకార శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఛాంబర్ లో అఖిలభారత సహకార వారోత్సవాల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, డ్వామా పిడి జనార్ధన్ రెడ్డి, ఇతర సహకార శాఖ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మెరుగైన వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా వివిధ రంగాలలో సహకార రంగాల అభివృద్ధి, సంఘాల విజయ గాధలను తెలియపరిచే లక్ష్యంతో సహకార వారోత్సవాలను ఈనెల 14 నుండి 20 తేది వరకు నిర్వహిస్తూ విజయవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించుకొని భవిష్యత్తుకు కావలసిన ప్రణాళికలను తయారుచేసి అమలు పరచడం, సహకార వ్యవస్థలో జరిగే మార్పులను, నూతన చట్టాలను సభ్యులకు తెలియజేస్తూ ప్రజలలో సహకార, ఉద్యమం పట్ల నమ్మకాన్ని, ఆసక్తిని కలగజేయడం సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ నెల 14 వ తేది సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం, 15వ తేదీ సహకార రంగం నందు నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన...16వ తేదీ వ్యవస్థాపక, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించడంలో సహకార సంఘాల పాత్ర...17వ తేదీ సహకార సంస్థలను వ్యాపార అభివృద్ధి స్థలంగా మార్చడం, 18వ తేదీ సహకార సంఘాల మధ్య సహకారం



పెంపొందించడం, 19వ తేదీ మహిళ, యువత, బలహీన వర్గాల సహకార రంగం... 20వ తేదీ సుస్థిర అభివృద్ధి సాధించుటకు మరియు ప్రపంచ ఆవిష్కరణ దిశగా తీసుకువెళ్లడంలో సహకార సంఘాల పాత్ర... తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఇసుక డిపోల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, నవంబర్ 13, రిపబ్లిక్ న్యూస్ ::** జిల్లాలోని ఆత్మకూరు, డోన్ నియోజకవర్గాలలో ఇసుక రీచ్ లు లేనందున ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిన్న తరహా వినియోగదారుల కోసం ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో ఇసుక డిపోలు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను ఇసుక రూ.884-లు, డోన్ నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను రూ.744/- చొప్పున ధర నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. సదరు దరఖాస్తు చేసుకునే ప్రైవేట్ వ్యక్తులకు గనుల శాఖ మినరల్ డీలర్ లైసెన్సు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరకు మాత్రమే ఇసుక సరఫరా చేయాల్సి వుంటుందన్నారు.. నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునేవారు స్వంతభూమి, రవాణా వాహన వివరాలు కలిగిన పత్రాలతో ఈనెల 19వ తేదీలోగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం సమీపంలో ఉన్న క్రాంతి నగర్ లోని జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆకస్మిక తనిఖీ.



## విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, నవంబర్ 13, రిపబ్లిక్ న్యూస్ ::** పాణ్యం మండలం మద్దూరు గ్రామంలోని మండల పరషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని గ్రామంలో ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను గుర్తించి నమోదు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు, టీచర్లను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మైదానం, తరగతి గదులు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మనబడి మన భవిష్యత్తు కింద చేపట్టిన పాఠశాల భవన నిర్మాణాల పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలకు హాజరైన విద్యార్థుల సంఖ్య, పాఠ్య పుస్తకాలు, మరుగుదొడ్ల నిర్వహణ, త్రాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.

# ఎన్డీఏ ప్రభుత్వ విధానాలపై ఇంటింటి ప్రచారం

**బండి ఆత్మకూరు,నవంబర్ 13,( రిపబ్లిక్ న్యూస్):-** ప్రజా పోరులో భాగంగా ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటా ప్రచారం చేపట్టింది.బుధవారం బండి ఆత్మకూరు మండలం పార్నపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వ విధానాలపై ఇంటింటా నిర్వహించింది.ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు డక్కరత్నం, మండల నాయకులు రాజు, డేవిడ్,మాబులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అధిక ధరలు,నిరుద్యోగం ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. అలాగే మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, దళితులపై దాడులు నిత్య కృత్యంగా మారాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వీటి నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి జమిలి ఎన్నికలు తీసుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రస్తుతం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజ్యమేలుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందన్నారు. అన్నదాత పెట్టుబడి సహాయం,తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, డీఎస్సీ ప్రభుత్వ ఉద్యోగాలు వీటిపై నాన్పుడు ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు.రెండు రోజుల క్రితం ప్రకటించిన బడ్జెట్లో వీటికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించకుండా ప్రజలు యువకులు నిరాశపరిచిందన్నారు.బండి ఆత్మకూరు మండలంలో వరి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఇటీవల తుపానులో దెబ్బతిన్న వరి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14వ తేదీన కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ సిపిఎం పార్టీ ప్రజా పోరు నిర్వహించింది.




# కులమతాలకు అతీతంగా

## భిన్నత్వంలో ఏకత్వం తో ముందుకు సాగాలి

## విజయవాడలో భిన్నత్వంలో ఏకత్వం సదస్సు

## హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి ఫరూక్,రవిశంకర్




**విజయవాడ నవంబర్ 13లిరిపబ్లిక్ న్యూస్**

కుల మతాలకతీతంగా, జాతి వైషమ్యాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ముందుకు సాగినప్పుడే శాంతి సౌభ్రాతృత్వంతో కూడిన సమాజం ఆవిష్కృతమవుతుందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం విజయవాడలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భిన్నత్వంలో ఏకత్వం సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథులుగా శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడారు. కుల మతాలను, వర్గవైషమ్యాలను రెచ్చగొట్టి కొందరు తమ స్వార్ధం కోసం కుట్రలు పన్నేవారు ఉన్నారని, అలాంటి వారి ని పట్టించుకోకుండా కుల మతాలకతీతంగా మిత్ర బంధంతో, సోదర భావంతో ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తనకు బైపాస్ సర్జరీ జరిగినప్పుడు నంద్యాలలో గురుమూర్తి అనే ఆర్యవైశ్య కులానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు రక్తదానం చేశాడని ఫరూక్ గుర్తు చేసుకున్నారు. శాసన సభాపతిగా ఉన్న అయ్యన్నపాత్రుడు తో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి 40 సంవత్సరాలుగా ఇప్పటివరకు కుల మతాలను పక్కనపెట్టి స్నేహబంధంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. గతంలో తామిద్దరం మంత్రివర్గంలో ఉన్నప్పుడు విజయవాడలో పక్కపక్క ఇళ్ళలోనే ఉండేవారమని, తామీద్దరికీ ఒక్క వ్యక్తే వంట చేసేవారని, ప్రస్తుతం కూడా పక్కపక్క ఇళ్లలోనే ఉన్నామని, ఒకే వంట మనిషి చేతి వంట తింటున్నామని, స్నేహానికి కులాలు మతాలు అడ్డు రావని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలా కుల మత జాతి బేధాలను పక్కన పెట్టాలని, మనమంతా మనుషులం అని, ఒకే రక్తమని మంత్రి ఫరూక్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫరూక్ షుబ్లీ తదితరులు హాజరయ్యారు.

# మహిళా అక్షరాస్యత దేశాభివృద్ధికి మూలం

## ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన మహిళలందరూ చదువు నేర్చుకోవాలి:-ఎన్. చంద్రశేఖర్(ఎంపీడీవో).

**పాములపాడు నవంబర్ 13 (రిపబ్లిక్ న్యూస్):**-పాములపాడులోని, స్త్రీశక్తి భవనంలో ఉదయం 10 గంటలకు ఎంపీడీవో-ఎం.చంద్రశేఖర్ అధ్యక్షతన ఉల్లాస్ వయోజన విద్య కార్యక్రమం గురించి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల చదువు దేశానికే మూలం అని అన్నారు. మండలంలోనీ, అన్ని గ్రామాలలో ఉన్న ఎంపిక చేయబడిన నిరక్షరాస్యులైన మహిళలు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకుని, అక్షర జ్ఞానం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎంఈఓ- బాలాజీ నాయక్ చదువుకు సంబంధించి ఏ విషయం అయినా సరే మా డిపార్ట్మెంట్ ను అడగవచ్చని తెలపడం జరిగింది. అదేవిధంగా వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలోని నిరక్షరాస్యులను గుర్తించారో , వారికి వాలంటీర్స్ ప్రతిరోజు చదువు నేర్పించి, చదువు అనే అక్షర దీపం వెలిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం- ఏ.ఉమామహేశ్వరి, ఎంపీడీవో-ఎం చంద్రశేఖర్, ఎంఈఓ-బాలాజీ నాయక్, వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ ఎస్.శ్రీనివాసులు, వెలుగు సీసీలు, వి బి కే లు, వాలంటీర్స్, ధనలక్ష్మి మండల మహిళా సమాఖ్య సభ్యులు, పొదుపు సంఘాల మహిళలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



ఈనెల 15,వ తేదీన సాయంత్రం 6-30 గంటలకు కార్తీక పౌర్ణమి రోజున మహానంది క్షేత్రంలో జ్వాలాతోరణం,కోటీ దీపోత్సవం కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి గారి ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది.

జ్వాలా తోరణ దర్శనం సంవత్సరంలో ఒక్కరోజు(కార్తీక పౌర్ణమి రోజు) మాత్రమే చూడగలిగిన కార్యక్రమం.ఈ దర్శనం వలన అపమృత్యు,అకాల మృత్యు దోషాలు తొలగిపోయి అనేక విధములైన ప్రమాదముల నుండి రక్షిస్తుంది.

మరియు కోటి దీపోత్సవంలో భక్తులందరికీ పాల్గొనే అవకాశం ఉన్నందున స్వయంగా పాల్గొని కోటి దీప కాంతులతో మీరు సైతం ఓ జ్యోతిని వెలిగించి సశాస్త్రీయంగా దీపపూజ చేసి తరించగలరు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com